# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 265 | వరంగల్ | బుధవారం, 22 జూలై 2026 | పేజీలు : 02


## బీఎల్ఓలకు సన్మానం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రం లోని పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకిత భావంతో సేవలు అందిస్తున్న బీఎల్ఓలను ఘనంగా సన్మానించారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో బీఎల్ఓలు చూపుతున్న శ్రద్ధ, బాధ్యతాయుతమైన సేవలను అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భైరి భార్గవ్ బీఎల్ఓలను అభినందించి సన్మానించారు.మహబూబాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ రవి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొని బీఎల్ఓల సేవలను ప్రశంసించారు.ప్రజల కోసం పనిచేసే ప్రతి సేవకుడికి గౌరవం ఇవ్వడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జీడి నరేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# ఎల్‌నీనోను ఎదుర్కొనేందుకు ప్రణాళిక

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమావేశం


**పాలకుర్తి వాణి, హనుమకొండ :** ఎల్‌నీనో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని దీన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండలోని కలెక్టరేట్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు,కలెక్టర్లతో వర్షాభావ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దేశమంతా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఆయా జిల్లాల్లో వ్యవసాయం, తాగునీటి లభ్యత,భూగర్భ జలాలు,వర్షాభావ పరిస్థితులు తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాజీ మంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు సాగు,త్రాగు నీటిని అందించే ఏకైక ప్రాజెక్టు దేవాదుల ప్రాజెక్టు అని,ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాలకు త్రాగునీరు, సాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు దేవాదుల ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అధికారి శ్రీ దేవసేన,ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,రామచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ,నాయుడు రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సహా వరంగల్ ఉమ్మడి జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# హిరణ్యాం అలంకరణలో రేణుక ఎల్లమ్మ

### పసుపు అలంకరణ లో రేణుకాఎల్లమ్మ



**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ పట్టణంలోని మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆషాఢ మాసం తొలి మంగళవారం సందర్భంగా అమ్మవారు పసుపు (హిరణ్యం)అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళవారం ప్రత్యేక దివ్య పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి పసుపుతో (హిరణ్యం) విశేష అలంకరణ చేసి, వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి వర్షాలు సమృద్ధిగా కురువాలని, పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకొంటూ నైవేద్యాలు సమర్పించారు.భక్తులు కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శ్యామ్ ప్రసాద్, దూడల శోభారాణి,దోసపాటి శ్రీలక్ష్మి,మంగ మమత, లోనే మంజుల, తుముకుంట్ల విజయ,మౌనిక,ఆలేటి పద్మావతి, కల్పన,పోగుల కవిత, సంధ్య,పావని, స్వాతి, ప్రవీణ, మానస,భాగ్య, సరళ, కళావతి, మినలాపురం శోభా, వాణి, హారీషా, కంటేడి సునీత,బోగ రజని,అరుణ,వీణ తదితరులు పాల్గొన్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# బాధిత కుటుంబాలకు తిరుపతిరెడ్డి బాసట

■ **బండి లక్ష్మి పార్థివ దేహానికి పూలమాలలతో నివాళులు**

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య గౌడ్ అత్త, మాజీ ఎంపీటీసీ కమ్మగాని పుష్ప లీల తల్లి బండి లక్ష్మి మృతి చెందారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైరి భార్గవ్, అనుముల అంజీరావు, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు కమ్మగాని ఆంజనేయులు, మాజీ వార్డ్ మెంబర్ కమ్మగాని రమేష్ గౌడ్ , పాలకుర్తి మండల యూత్ ఉపాధ్యక్షులు పసులాది ప్రశాంత్ , సోషల్ మీడియా నాయకులు గజ్జి జనార్ధన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పులి గణేష్ గౌడ్ కుటుంబానికి పరామర్శ**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ OBC సెల్ కార్యదర్శి పులి గణేష్ గౌడ్ మాతృమూర్తి దివంగత పులి రుక్కమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బండి లక్ష్మి పార్థ దేహానికి నివాళులు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్ అత్త, మాజీ ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల తల్లి బండి లక్ష్మి పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ , మండల పార్టీ అధ్యక్షులు పోగు శ్రీనివాస్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పెనుగొండ రమేష, పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్, సలేంద్ర సందీప్ కళ్యాణి, పన్నీరు వెంకన్న, ఎండి సలీం, గాదపాక భాస్కర్, గుడ్ల వెంకన్న, అంజి రావు ,



ఎండి అబ్బాస్ అలీ, ఎండి యాకూబ్, ఘనపురం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025–26
# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, పాలకుర్తి వాణి:** SC యాక్షన్ ప్లాన్ 2025-26 లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టి ఈ నెల 24 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో యాక్షన్ ప్లాన్ అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అమలు, లక్ష్యాల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, బ్యాంకు అనుసంధాన అంశాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను ఎస్సీ జనాభా ప్రాతిపదికగా మూడు కేటగిరీల వారీగా మండలాలు, మున్సిపాలిటీలకు కేటాయించినట్లు తెలిపారు.



## జలాశయాల పనులు పరిశీలించన సీపీఎం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టి ఏండ్లు గడుస్తున్న నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయని సిపిఎం సభ్యులు ఆరోపించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఆధ్వర్యంలో నాయకుడు రిజర్వాయర్ పనులను సందర్శించారు. గతంలో కొంతమేర పనులు జరిగాయని, ఇప్పుడు మాత్రం అసలు ముందుకు సాగడం లేదని వాపోయారు. అసంపూర్తిగానే వదిలేశారన్నారు. అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయినికి శుభా కాంక్షలు



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ఆ తరేషన్ రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు ఆధ్వర్యంలో పశ్చిమ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఆథరైజ్ రేషన్ డీలర్ల గౌరవ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఎమ్మెల్యే కి రేషన్ డీలర్ల సమస్యలు వచ్చేనెల ఆగస్టు2026. మూడు నెలల బియ్యము ఉన్నందున రేషన్ షాపులో మిగిలి ఉన్న దొడ్డు బియ్యం ప్రభుత్వం త్వరగా తీసుకుని పొమ్మని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందిస్తూ సివిల్ సప్లై కమిషనర్ తో మాట్లాడి, వారు అతి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ మోహన్, జిల్లా కోశాధికారి T. సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు P. రమేష్, వెనుకంటి విజయ పాల్, బత్తుల మహేష్,A. వెంకటేశ్వర్లు, మహేశ్వరం. గౌరీ శంకర్, సహాయ కార్యదర్శి.K. శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ. J. రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు. రాచమల్ల రాజు, కూచన సురేష్, నరెట్ల మహేందర్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఈజీఎస్ అమలుపై కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ కావ్య



**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) అమలు, ఉపాధి కల్పన, వేతనాల చెల్లింపుల స్థితిగతులపై వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ లో ప్రశ్నించారు. ఉపాధి కోరిన కుటుంబాలకు ఎంత మేర పని కల్పించారు? సగటున ఎన్ని పని దినాలు లభించాయి? వేతనాల చెల్లింపుల్లో ఏమైనా బకాయిలు ఉన్నాయా? అనే అంశాలపై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖను ఆమె వివరణ కోరారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేశ్ పాస్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## తాగునీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రత

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** సోమేశ్వరాలయ ఘాటు రోడ్డులో ఏర్పాటైన ఓ తాగునీటి ట్యాంకు వద్ద అపరిశుభ్రత నెలకొంది. చెత్తాచెదారం, పిచ్చి మొక్కలతో అధ్వానంగా మారింది. ట్యాంకు నల్లాల నుంచి నీళ్లు కూడా కారుతున్నాయి. వెంటనే తాగునీటి ట్యాంకు వద్ద నెలకొన్న అపరిశుభ్రతను శుభ్రం చేసి తొలగించాలని భక్తులు కోరుతున్నారు. పరిశుభ్రమైన తాగునీరు లేక మినరల్ వాటర్ బాటిల్లను కొనుక్కోవాల్సి వస్తుందని వరంగల్, నల్గొండ జిల్లాలకు చెందిన భక్తులు శ్రీనివాస్, మహేష్, రాజేష్, ప్రియాంక, మోహన్ వాపోయారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341